

# మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల/నారాయణపేట


## లలితా త్రిపుర సుందరీ దేవీగా వాసవీమాత

◆నిత్య పూజలందుకుంటున్న అమ్మవారు

◆అమ్మవారిని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి, అక్టోబర్19, ప్రభాతవార్త:** నేటి సమాజంలో ప్రతి ఒక్కరు యాంత్రిక జీవితానికి అలవాటు పడి దైవ మార్గానికి దూరమవుతున్నారని, ప్రతి ఒక్కరు దైవమార్గాన్ని అనుసరిస్తే కుటుంబంలో, సమాజంలో సుఖ శాంతులు విరజిల్లుతాయని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. దేవీ శరన్నవరాత్రోత్స వాలను కల్వకుర్తిలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. గురువారం అమ్మవారు లలితా త్రిపుర సుందరీ దేవీ అలంకరణలో అలంకరింపజేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ వాసవీమాత అనుగ్రహానికి ప్రతి ఒక్కరు పాత్రులు కావాలని ఆయన పేర్కొన్నారు. అచల లోక పావనిగా వాసవీమాత భక్తులకు అనుగ్రహాన్ని ప్రసాదించునని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా ఉదయం సుప్రభాత సేవతో పూజలు ప్రారంభమయ్యాయి. అమ్మవారికి, పరివార దేవతలకు అభిషేకాలు, ప్రాత:కాల పూజలను ఆలయ పండితులు నిర్వహించారు. దంపతులచే అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు. వేద పండితులచే వేద పారాయణం, బాలబోగము కార్యక్రమాలు చేపట్టారు. గీత ప్రచార సమితి కల్వకుర్తి బృందం ఆధ్వర్యంలో భగవద్గీత, విష్ణు సహస్రనామ, లలితా సహస్రనామ, హనుమాన్ చాలీసా, సామూహిక పారాయణాలు చేపట్టారు. సాంస్కృతిక, వినోద కార్యక్రమాలు, దేవతలందరికి హారతి, మహానైవేద్యముల సమర్పణ, ప్రసాదవితరణ, భక్తులందరికి భోజన కార్యక్రమము, శ్రీ గురు రాఘవేంద్ర నాదస్వర బృందం వాసవి దేవాలయం వారిచే నాదస్వర విన్యాసం, కోలాటములు, దాండియా కార్యక్రమాలను నిర్వహించారు. ప్రదోష పూజలు, మంగళహారతి, మంత్ర పుష్పం, తీర్థ ప్రసాద వితరణల కార్యక్రమాలను భక్తులకు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం కసిరెడ్డి నారాయణరెడ్డిని ఆలయ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్‌బాబు, ఉత్స వ కమిటీ అధ్యక్షులు మాచిపెద్ది అశోక్‌లు శాలువాతో సన్మానించి మెమోంటోను బహుకరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బ్రుంగి ఆనంద్‌కుమార్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్, కోశాధికారి శివ్వ జగదీశ్వర్, అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీధర్, ఉత్స వ కమిటీ అధ్యక్షులు మాచిపెద్ది అశోక్, ప్రధాన కార్యదర్శి రాఘవేందర్, కోశాధికారులు శ్రీను, కోటేశ్వర్, వాసవీక్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి ఆంజనేయులు, కోశాధికారి అశోక్, మిల్లర్ల సభ్యులు మండల, పట్టణ అర్యవైశ్య సంఘం, అవోపా మరియు ఆర్యవైశ్య, యువజన సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం, వాసవీ క్లబ్ మరియు వాసవి వనితాక్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



కసిరెడ్డి నారాయణరెడ్డిని సన్మానించి మెమెంటో అందజేస్తున్న దృశ్యం

## కుటుంబ పాలనకు..

# కేరాఫ్ అడ్రస్‌గా కాంగ్రెస్ పార్టీ

- రాసిచ్చిన స్క్రిప్ట్ చదివి అబాసుపాలవుతున్న రాహుల్‌గాంధీ
- ఖర్గేను పక్కకు పెట్టి కాంగ్రెస్‌ను కుటుంబ పార్టీగా మార్చేశారు
- ఏ యాత్రనైనా మధ్యలోనే వదిలేసే మనస్థత్వం రాహుల్‌గాంధీది..
- కాలేశ్వరం ఖర్చే రూ.లక్ష కోట్లు కానప్పుడు లక్ష కోట్ల అవినీతి ఎలా సాధ్యం
- లక్ష కోట్ల అవినీతి జరిగితే ఫిర్యాదు ఎందుకు చేయలేదు
- బీసీల గురించి మాట్లాడే రేవంత్‌రెడ్డి బీసీ బిడ్డ పొన్నాలను దారుణంగా అవమానించడం..
- రాబోయే ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధిస్తుంది: మంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్‌గౌడ్



(ఫైల్)

**మహబూబ్‌నగర్ బ్యూరో అక్టోబర్19 ప్రభాత వార్త:** ఎవరో రాసిచిన స్రి క్ప్టను వల్లె వేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్‌గాంధీ ప్రజల్లో అబాసుపాలు అవ్వడం ఖాయమని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్. వి.శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. రాష్ట్రంలో కుటుంబ పాలన నడుస్తుందని పేర్కొంటున్న రాహుల్‌గాంధీ వారి తాత ముత్తాతల నుంచి కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్నదేమిటో మర్చిపోయారా అని ఆయన ప్రశ్నిం చారు. గురువారం నాడు మహబూబ్ నగర్‌లోని తమ క్యాంపు కార్యాలయంలో మంత్రి మీడియాతో మాట్లాడారు. ఓ మాజీ ప్రధాని కుమారుడు కాకుంటే రాహుల్‌గాంధీకి రాజకీయాల్లో ఉన్న అర్హత ఎందని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు ఖర్గేను పక్కన పెట్టి పెత్తనమంతా వీరే చెలాయిస్తున్నారని విమర్శించారు. ఆయన పేరుకే అధ్యక్షుడని పార్టీ అంత వారి కనుసన్నల్లోనే నడుస్తుందని ప్రపంచానికంతా తెలుసనన్నారు. గతంలో మన్మోహన్‌సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు కూడా ఆయనను రబ్బర్ స్టాంప్ మాదిరిగా వాడిన ఘనత వీరదన్నారు. కానీ ఉద్యమ నేత కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులు తెలంగాణ కోసం పోరాడి జైలుకు వెళ్లారని గుర్తు చేశారు. కాలేశ్వరం ప్రాజెక్టు అవినీతి గురించి రాహుల్ గాంధీ మాట్లాడిన తీరు చూస్తే ఆయన తెలివెంటో అర్థమవుతుందన్నారు. ప్రాజెక్టు కోసం లక్ష కోట్లు ఖర్చు కానప్పుడు లక్ష కోట్లు అవినీతి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. ఇంత తెలివిలేని ఆరోపణ ప్రపంచంలో ఎవరైన చేస్తారా అని నిలదీశారు. భోఫోర్స్ సహా పలు కేసుల్లో ప్రధాని మోడీతో లాలూచి పడి జైలుకు వెళ్లకుండా తప్పించుకుంటున్న రాహుల్ గాంధీ కుటుంబం గుజరాత్‌లో బీజేపీతో కుమ్మక్కు రాజకీయాలు చేయడం వల్లే అక్కడ పోటీలో నిలువలేకపోయారని విమర్శించారు. బీఆర్ఎస్, బీజేపీ ఎన్నటికి ఒక్కటి కాదని మంత్రి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీనే బీజేపీతో అంటకాగుతోందన్నారు. కూటముల పేరిట ఆ రెండు పార్టీలు కలిసి ప్రాంతీయ పార్టీలను ఎదిగివ్వడం లేదన్నా రు. రాహుల్‌గాంధీ ఏ యాత్ర చేసిన మధ్యలోనే వదిలేస్తాడని, అది ఆయన మనస్తత్వమని తెలిపారు. బీసీలకు బీఆర్ఎస్ సర్కారు తగిన గుర్తింపు ఇవ్వడం లేదంటూ మొసలి కన్నీరు కారుస్తున్న కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలో ఉన్నప్పుడు దేశంలో 60శాతం ఉన్న బీసీలకుఎందుకు బీసీ మంత్రిత్వశాఖ ఇవ్వలేదని ప్రశ్నించారు. బీసీ మంత్రినైన తనకు ఒక్కడికే 7 శాఖలను కేటాయించి బీసీలపై తనకు ఎంత ప్రేమ ఉందో సీఎం కేసీఆర్ చూపించారని తెలిపారు. కాంగ్రెస్ హయంలో ఒక్క బీసీ మంత్రికైన ఇన్ని శాఖలు కేటాయించారా అని ప్రశ్నించారు. మీ పార్టీ నుంచి ఎంత మంది బీసీలు సీఎంగా అయ్యారని అడిగారు. ఓట్లేసే యంత్రాలుగా బీసీలను వాడిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని, అధికారం కోసం బీసీలను పావులుగా వాడుకున్నారన్నారు. బీసీల గురించి ఇంత ప్రేమ వలకబోస్తున్న కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షుడే 45 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న మాజీ పీసీసీ అధ్యక్షులు పొన్నాలను చచ్చే వయస్సులో పార్టీ మారుతున్నాడని నీచంగా మాట్లాడి అవమానించాడన్నారు. బీసీలపై వారికున్న కపట ప్రేమకు ఇది నిదర్శన మన్నారు. రేవంత్‌రెడ్డి ఎన్ని పార్టీలు మారి ఇప్పుడు కాంగ్రెస్ అధ్యక్షులు అయ్యారో -మిగతా3లో..

## జోగులాంబ బ్యారేజీని ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలి

- కృష్ణానదిలో సాగునీటి వాటా తేల్చాలి
- నిర్మాణానికి అడ్డుగా ఉన్న కేంద్ర గెజిట్ తొలగించి జాతీయ రహదారి ప్రాజెక్టుగా గుర్తించాలి
- అన్ని పార్టీలు బ్యారేజ్ అంశంపై మాట్లాడాలి
- బ్యారేజ్ కం రోడ్ బ్రిడ్జి కోసం త్వరలోనే పాదయాత్ర
- బ్యారేజీ సాధన సమితి నాయకులు పెద్ద మల్లయ్య, కాశన్న యాదవ్ పెరుమాళ్ళ శ్రీనివాస్



సమావేశంలో మాట్లాడుతున్న బ్యారేజీ సాధన సమితి నాయకులు

**చిన్నంబావి, అక్టోబర్19, ప్రభాతవార్త:** దక్షిణ తెలంగాణకు సాగునీటి వరప్రదాయని తెలంగాణ గుండెకాయ గా నిలిచే ఏకైక ప్రాజెక్ట్ వెల్దూరు గుందిమల్ల (జోగులాంబ బ్యారేజ్ ) అంశాన్ని రాష్ట్రంలోని అన్ని పార్టీలుతమ ఎన్నికల ప్రధాన ఎజెండాలో చేర్చాలని వెల్దూరు గుందిమల్ల సాధన సమితి నాయకులు పెద్ద మల్లయ్య, కాశన్న యాదవఖ, పెరుమాళ్ళ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. గురువారం చిన్నంబావి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోవారు మాట్లాడుతూ..గత 2018 ఎన్నికల నుండి కృష్ణా నది పై అల్లంపూర్ కొల్లాపూర్ నియోజకవర్గాలను కలుపుతూ బ్యారేజ్ కం రోడ్డు బ్రిడ్జి నిర్మించి జాతీయ రహదారిని ఏర్పాటు చేయాలని పోరాడుతున్నామని అందులో భాగంగానే మూడేళ్ల క్రితం అక్టోబర్ 5,2020 సంవత్స రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జోగులాంబ బ్యారేజ్ పేరుతో ప్రాజెక్ట్ నిర్మిస్తామని హామీ ఇచ్చారని ఆ హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో సుమారు 100 టీఎంసీలు కృష్ణా జలలాను తెలుగు రాష్ట్రాల్లో కృష్ణ, గోదావరిపై నూతన ప్రాజెక్టులను నిలువరిస్తూ కేంద్ర బిజెపి ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ ద్వారా నూతన ప్రాజెక్టుల నిర్మాణానికి అడ్డుగా మారింతని కేంద్ర గెజిట్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పును అమలుపరచాలని, తెలంగాణ వాటాను తేల్చాలని డిమాండ్ చేశారు అలాగే గుందిమల్ల నుండి గద్వాల ఆర్డిఓ కార్యాలయం వరకు పాద యాద్ర చేపడతామని తెలిపారు. ప్రస్తుత ఎన్నికల్లో ప్రధాన పార్టీలు అన్ని ఇట్టి అంశంను వారి పార్టీ మేనిఫెస్టో లో చేర్చాలని డిమాండ్ చేశారు. పార్టీలన్ని జోగులాంబ బ్యారేజ్ అంశం పై మాట్లాడకపోతే వచ్చే ఎన్నికల్లో తెలంగాణ ప్రజల తరవున అన్ని పార్టీలను నిలదీ స్తామని హెచ్చరించారు. ఇప్పటికే రాష్ట్రంలో దక్షిణ తెలంగాణ వివ క్షతకు గురి అవుతుందని పట్టించుకోకపోతే మరో సారి దక్షిణ తెలం గాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం సైతం చేయడానికి సిద్దమవు తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద మల్లయ్య, పెరుమాళ్ళ శ్రీనివాస్, పెరుమాళ్ళ తిరుపతయ్య, మధుసూధన్ గౌడ్, కమిరెడ్డి కృష్ణయ్య, పెరుమాళ్ళ రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ టీం తనిఖీలు

- అక్రమంగా మద్యం, డబ్బులు తరలిస్తే సమాచారం ఇవ్వండి



తూముకుంట,బొల్లారం చౌరస్తాలో వాహనాలను తనిఖీ చేస్తున్న ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ టీం

**వీపనగండ్ల, అక్టోబర్19, ప్రభాతవార్త:** నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల వరకు ప్రజలను డబ్బుతో మద్యంతో మభ్య పెట్టకూడదని ఉద్దేశంతో ఎన్నికల సంఘం ఫ్లయింగ్ స్క్వాడ్ టీంను ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగానే వీపనగండ్ల, చిన్నంబావి, పాన్గల్ మండల కేంద్రాలకు ఆర్.రవి ఫ్లయింగ్ స్క్వాడ్ టీం లీడర్‌గ (ఏడి అగ్రికల్చర్ ) సారథ్యంలో ఒక టీం ఏర్పాటు చేయడం జరిగింది. గురువారం తూముకుంట చౌరస్తాలో, బొల్లారం చౌరస్తాలో వాహనాలను తనిఖీ చేయడం జరిగిందని రవి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనాలలో ఎవరైనా మద్యం, డబ్బులను తరలిస్తే ప్రజలు మాకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్ కుమార్, హాజ్మొనుద్దీన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 10 లీటర్ల నాటుసారా పట్టివేత

**వెల్దండ, అక్టోబర్ 19 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గుండాల గ్రామానికి చెందిన లక్ష్మమ్మ తన ఇంట్లో అక్రమంగా 10 లీటర్ల నాటుసారాను నిల్వ ఉంచడంతో ఎస్ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి స్వాధీనపర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో నాటుసారా తయారు చేసిన, విక్రయించిన కేసులు నమోదు చేస్తామన్నారు.

## పోలింగ్ మెటీరియల్ సరఫరా, సేకరణ కేంద్ర ఏర్పాట్లు పూర్తి చేయాలి



గోదాంను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్పీ

**వనపర్తి క్రైం, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా చిట్యాల గ్రామం వద్ద ఉన్న మార్కెట్ యార్డు గోదామును పోలింగ్ మెటీరియల్ సరఫరా, సేకరణ కేంద్రంగా వినియోగించుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. గురువారం జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తితో కలిసి గోదామును పరిశీలించారు. ఎన్నికల నియమావళి నిబంధనల ప్రకారం గోదాముకు ఉండాల్సి న అన్ని వసతులు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రహరీ గోడ, సీసీ టివి, కెమెరాలు వెంటనే పెట్టించాలనీ ఆదేశించారు. ఎన్నికల నిర్వహణ సిబ్బందికి శిక్షణ, భోజన ఏర్పాట్లు, తాగు నీరు, మరుగుదొడ్లు, విద్యుత్ దీపాలు వంటి సౌకర్యవంతమైన ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయన వెంట ఆర్డీఓ పద్మావతి, తహశీల్దార్ యాదగిరి, ఇతర అధికారులు ఉన్నారు.

## ఆలయానికి విరాళాలు అందజేత

**వెల్దండ, అక్టోబర్ 19 ప్రభాతవార్త:** మండల మండల పరిధిలోని కొట్ర గ్రామంలో గౌడ కులస్థుల ఆరాధ్య దైవమైన శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన బాదేపల్లి సాయిలుగౌడ్ రూ.10వేలు, తిర్మన్‌దాస్ మల్లయ్యగౌడ్ రూ.10వేలు, నర్సింహ్మాగౌడ్‌లు రూ.5వేల చొప్పున ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఆలయ నిర్మా ణానికి విరాళాలు అందించిన దాతలను కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నాగరాజుగౌడ్, గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు అల్లాజీగౌడ్, సభ్యులు ఉడతల వెంకటయ్యగౌడ్, మడ్డి అంజయ్యగౌడ్, బల్‌రాంగౌడ్ తదితరులు ఉన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

దుర్గామాత దీవెనలు, ప్రజల ఆశీర్వాదంతో గెలిచి నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తా: కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి

**వెల్దండ, అక్టోబర్ 19 ప్రభాతవార్త:** దుర్గామాత దీవెనలు, ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బుధవార్‌పేట ఆంజనేయ స్వామి ఆలయంలో నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాతను నిత్యం భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేపట్టారు. అమ్మవారిని మిర్యాల రాజయ్య పద్మ దంపతులు, పూరి వజ్రలింగం భాగ్యలక్ష్మి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి లలితా త్రిపురసుందరీ దేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ ఎమ్మెల్సీని శాలువాలతో సన్మానించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ భక్తి ద్వారానే ముక్తి లభిస్తోందని, నిత్య పూజల వల్ల మన ప్రాంతం సుఖ సంతోషాలతో విరాజిల్లుతుందన్నారు. కార్యక్రమంలో వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్, మండల అధ్యక్షులుఉప్పు ఆంజనేయులు, మిర్యాల రాజయ్య, వెంకటయ్య యాదవ్, జూలూరి సైదులు, రాజశేఖర్, హరికిషన్‌నాయక్, పోలే రాజు, ఎర్ర శ్రీను, సంతోష్, వజ్రలింగం, కేశమల్ల కృష్ణ, పురుషోత్తం, రవీందర్‌రావుతో పాటు తదితరులు ఉన్నారు.

## ప్రజలు మేల్కొవాలి...

# తెలంగాణ ద్రోహిని తరిమికొట్టాలి

- గ్రామాల్లో అభివృద్ధి శూన్యం : నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూచకుళ్ల రాజేష్‌రెడ్డి



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్19 ప్రభాతవార్త:** రెండు పర్యాయాలు ఎన్నుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని, రాబోవు ఎన్నికల్లో ప్రజలు మోసపోకుండా తెలంగాణ ద్రోహిని తరమికొట్టాలని నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూచకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. తెల్కపల్లి మండలం ఆలేరు గ్రామంలో ప్రజా చైతన్యయాత్రను నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూచకుళ్ల రాజేష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలోని ప్రతి గడప గడపకు తిరిగి కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరుగ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే పేదల సంక్షే మానికి ఇందిరమ్మ ఇండ్ల స్థలాలతో పాటు వ్యవసాయ భూమిని పంపిణీ చేయడం జరిగిందని, 10 సంవత్స రాల కేసీఆర్ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి శూన్యమని విమ ర్శించారు. ఇచ్చిన హామీలను అమలు చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రకటించి హామీలన్నింటిని అమలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ.2500లు, రూ.500లకు సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణించే పథకాన్ని ప్రవేశ పెడుతామ న్నారు. ప్రతి సంవత్స రం 15వేల రూ॥లు రైతులకు అందిస్తున్నామని, కౌలు రైతులకు కూడా 12వేల రూ॥లు చెల్లించడం జరుగుతుందన్నారు. గృహలక్ష్మి పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా అందించడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్లకు అదనపు గది నిర్మాణానికి రూ.3లక్షల రూ॥లను, ఇంటి స్థలం ఉన్న ప్రతి ఒక్కరికి రూ.5 లక్షలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే నీటిని అమలు చేస్తామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన దళిత ముఖ్యమంత్రి వ్యవసాయ భూ పంపిణీ, రైతు రుణమాఫీ ఉచిత విద్య, ఇంటికో ఉద్యోగంహామీలను అమలు చేయలేదన్నారు. అంతకు ముందు గ్రామంలోని అంబేద్కర్, స్వామి వివేకానంద విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా బిజినపల్లి మండలం కారకొండ గ్రామానికి చెందిన సర్పంచ్ శ్రీశైలం, ఉప సర్పంచ్ తిరుపతిరెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు కొండల్‌రావు, వార్డు సభ్యులు సాయిలు, వార్డు సభ్యులు విష్ణు, నిరంజన్‌రావు, రమేష్‌రావు, రమేష్‌గౌడ్, వెంకట్‌రావు, నరేందర్‌రెడ్డిలతో పాటు పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో రాజేష్‌రెడ్డి ఆధ్వ ర్యంలో చేరారు. పార్టీలో చేరిన వారికి రాజేష్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు పార్టీ బలోపేతానికి, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకు కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో బిజినపల్లి మండల జెడ్పీటీసీ హరిచరణ్‌రెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ యాదయ్య, తాడూర్ జెడ్పీటీసీ రోహిణి గోవర్ధన్‌రెడ్డి, తెల్కపల్లి జెడ్పీటీసీ సుమిత్ర, ఎంపీటీసీ ఈశ్వరయ్య, రమేష్, ఆనంద్, ఎంపీటీసీ ఉమాదేవి కుమార్, మాజీ వైస్ ఎంపీపీ పర్వతాలు, శైన్‌పల్లి సర్పంచ్ అవంతి శంకర్, నాయకులు శ్రీనివాసులు, రంగారెడ్డి, బుచ్చిరెడ్డి, గీతారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



పార్టీలో చేరిన నాయకులతో రాజేష్‌రెడ్డి

## ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా అమలయ్యేలా కృషి చేయాలి

◆వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



ఎన్నికల కమాండో రూమ్ ను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి క్రైం, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా నిర్వహణ జరిగేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయంలో ఏర్పాలు చేసిన కమాండ్ కంట్రోల్ రామ్ ను గురువారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా అమలయ్యేలా కంట్రోల్ రూం నుండి పర్యవేక్షిణ ఉండాలన్నారు. జిల్లాలో ఫ్లయింగ్ స్క్వాడ్, సర్వైకల్ స్టాటస్టిక్ టీంలు నిర్వహిస్తున్న పర్యవేక్షణ, తనిఖీలు, పారదర్శకంగా ఎలా జరుగుచున్నవి, వివిధ పత్రికల్లో వస్తున్న ప్రచారాలు, టి.విలలో వచ్చే వార్తలు, ప్రచారాలు సైతం ఒకే చోట నుండి పర్యవేక్షణ జరిగి, సమస్య ఉత్పన్నమయితే నిమిషాల వ్యవధిలో పరిష్కరించే విధంగా కమాండ్ కంట్రోల్ రూంలో ఏర్పాట్లు ఉండాలన్నారు. కమాండ్ కంట్రోల్ రూంలో విధులు నిర్వహించే సిబ్బందిని వాళ్లకు కేటాయించిన విధులను అడిగి తెలుసుకున్నారు. బాధ్యతలను సక్రమంగా పకడ్బందీగా నిర్వహించాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా అధికారులు తదితరులు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలే చేరికలకు మూలం..

-ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి



పార్టీలో చేరుతున్న వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:** రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు రాష్ట్ర అభివృద్ధి పనులను చూసి ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పర్చుకునేందుకు కారెక్కుతున్నారని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం తిమ్మాజిపేట మండలం గోరిట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, నాగర్‌కర్నూల్ మండలం కుమ్మెర గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు, తాడూర్ మండలం ఐతోల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వేర్వురుగా ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గులాబీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేస్తుందని, పేదలను అభివృద్ధి పర్చాలనే లక్ష్యంతో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి కులాల వారిగా అభివృద్ధి పరుస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న మారుమూల ప్రాంతాలను సైతం అభివృద్ధి పర్చేందుకు ప్రత్యేక నిధులను ఏర్పాటు చేసి ఆ ప్రాంతాలను అభివృద్ధి పరుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తాండలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరిజనుల అభివృద్ధే లక్ష్యంగా నిధులను మంజూరు చేయడం విశేషమన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణరాష్ట్రంలోనే కాదు... భారతదేశంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో మేమందరం పనిచేయడానికి సిద్దంగా ఉన్నామన్నారు. పార్టీలో చేరిన వారు కుమ్మెర గ్రామానికి చెందిన ఆనంద్, సతీష్, లక్ష్మణ్, సమీర్, హైమద్, అనిల్, మల్లేష్, శ్రీకాంత్‌లతో పాటు పలువురు నాయకులు, ఐతోల్ గ్రామానికి చెందిన జేసీబీ బాలయ్య, బండారి రామచంద్రయ్య, బాలయ్య, నాగయ్య, తిరుపతి, కత్తె బాలయ్యలతో పాటు పలువురు నాయకులు చేరారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు



**వనపర్తి క్రైం, అక్టోబర్ 19, ప్రభాతవార్త :** వనపర్తి పురపాలక కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం బాలాత్రిపుర సుందరి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారికి భక్తులు అభిషేకము, కుంకుమార్చన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ, అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుతోట దేవరాజు, కోశాధికారి దాచ శివకుమార్, యువజన సంఘం అధ్యక్షులు మచ్చు వెంకటేష్, మహిళా సంఘం అధ్యక్షురాలు కలకొండ భాగ్యలక్ష్మి, ప్రధానకార్యదర్శి అనంత ఉమావతి, కార్యవర్గ సభ్యులు కొంపల శ్రీ లక్ష్మి, కొండూరు ప్రవీణ్, మంజుల, సుప్రియ, కండె అరుణ, శ్రీదేవి, గాయత్రి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కంఠమహేశ్వర స్వామి ఆలయానికి విరాళాలు అందజేత...



**వెల్దండ, అక్టోబర్ 19 ప్రభాతవార్త:** మండల మండల పరిధిలోని కొట్ర గ్రామంలో గౌడ కులస్థుల ఆరాధ్య దైవమైన శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన బాదేపల్లి సాయిలుగౌడ్ రూ.10వేలు, తిర్మన్‌దాస్ మల్లయ్యగౌడ్ రూ.10వేలు, నర్సింహ్మాగౌడ్‌లు రూ.5వేల చొప్పున ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఆలయ నిర్మాణానికి విరాళాలు అందించిన దాతలను కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నాగరాజుగౌడ్, గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు అల్లాజీగౌడ్, సభ్యులు ఉడతల వెంకటయ్యగౌడ్, మడ్డి అంజయ్యగౌడ్, బల్‌రాంగౌడ్ తదితరులు ఉన్నారు.

## ఒకటవ వార్డులో ఎమ్మెల్యే సతీమణి ఇంటింటి ప్రచారం



**భూత్పూర్, అక్టోబర్ 19, ప్రభాతవార్త :** దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సతీమణి ఆల మంజుల మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, వార్డు కౌన్సిలర్ బాలకోటితో కలిసి గురువారం భూ త్పూర్ మున్సిపల్ పరిధిలోని ఒకటవ వార్డులో విస్తృతంగా పర్యటించారు. వార్డులోని సిద్దాయపల్లితో పాటు పల్లిగుండ్లతండా, గెగ్య తండా, నల్లగుట్టతండా, వసురాంతండా, రాందాస్ తండాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఓటర్లను కలుస్తూ అభివృద్ధిని చూసి ఓటేయాలని కోరారు. బడుగు, బలహీన వర్గాలు, వెనకబడిన వర్గాల అభ్యున్నతిని కోరే సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ పార్టీకే ఓటెయ్యాలన్నారు. జిల్లాలో ఏ నియోజకవర్గంలో జరగని అభి వృద్ధి, సంక్షేమ పథకాలను దేవరకద్ర నియోజకవర్గంలో ఆల అమలు చేసి చూపించారని, మూడో సారి ఆలను గెలిపిస్తే మరింత అభివృద్ధికి పాటుపడతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, ముడా డైరెక్టర్ మూస సాయిలుతో పాటు నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, తూము శ్రీనివాస్‌రెడ్డి, టి మురళీధర్‌గౌడ్, మూస బాలస్వామి, రామకృష్ణ, సత్తూర్ అశోక్‌గౌడ్, గడ్డం ప్రేమ్, గడ్డం యాదయ్య, బజార్ పరుశురాం, గడ్డం మునుస్వామి, గడ్డం భీమస్వామి తదితరులు పాల్గొన్నారు.

## భూత్పూర్‌లో ఆకట్టుకున్న శ్రీకృష్ణరాయభారం పద్యనాటకం..

**-దుర్యోధనుడిగా అలరించిన దళితరత్న అవార్డు గ్రహీత బోరింగ్ నర్సింహులు**



**భూత్పూర్, అక్టోబర్ 19, ప్రభాతవార్త :** దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా భూత్పూర్ పట్టణ కేంద్రంలోని శ్రీఅంజనేయస్వామి దేవాలయంలో దుర్గాదేవి మాత విగ్రహాన్ని ప్రతిష్టించి అమ్మవారిని రోజుకో అవతారంలో కొలుస్తూ ప్రతినిత్యం భక్తుల కోసం సాయంత్రం ఉత్సవ కమిటీ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తోంది. గురువారం శ్రీరత్నమాల బ్రహ్మానందచారి సంగీత నాటక అకాడెమి ఆధ్వర్యంలో శ్రీకృష్ణరాయభారం అను పద్యనాటకాన్ని ప్రదర్శించారు. ఇందులో దుర్యోధనుడిగా బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు, దళితరత్న అవార్డు గ్రహీత బోరింగ్ నర్సింహులు పాత్రలో జీవించి అందరి మెప్పించి అలరించారు. బోరింగ్ హావభావాలు పలువరి చేత ప్రశంసలు అందుకునేలా చేశాయి. శ్రీకృష్ణుడిగా రామశర్మ, అర్జునుడిగా హస్నాపూర్ మన్యంకొండలు తమ తమ పాత్రలో జీవించారు. ఈ నాటకాన్ని స్థానిక మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, శ్రీరత్నమాల బ్రహ్మానందచారి సంగీత నాటక అకాడెమి అధ్యక్షుడు టి మురళీధర్‌గౌడ్‌లు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముడా డైరెక్టర్లు సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్, మూస సాయిలుతో పాటు నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, సత్తూర్ అశోక్‌గౌడ్, తూము శ్రీనివాస్‌రెడ్డి, సత్తూర్ సురేష్‌గౌడ్, సత్తూర్ రాకేష్‌గౌడ్, సత్తూర్ తిరుపతయ్యగౌడ్, మేకల సత్యనారాయణ, గొడుగు వెంకటరాజు, కడప వెంకటనారాయణ, గడ్డం ప్రేమ్ కుమార్, గడ్డం యాదయ్య, గడ్డం మునుస్వామి, గడ్డం భీమస్వామి, బజార్ పరుశురాం, దొబ్బలి శ్రీశైలం, గడ్డం డీలర్ నర్సింహ్మా, గడ్డం శ్రీనివాసులు, మండి ఆటో వెంకటయ్య, మాల విఠల్‌దాస్ వెంకటేష్, వడ్ల బ్రహ్మయ్య, రామురాథోడ్, బీక్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అసమర్థ ఎమ్మెల్యేను సాగనంపాలి...

**-కల్వకుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి**



**కల్వకుర్తి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:** కల్వకుర్తి నుంచి ఇప్పటికే మూడుసార్లు గెలుపొందిన అసమర్థ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను ఇంటికి సాగనంపాలని ఉమ్మడి మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ, కల్వకుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. కల్వకుర్తి మండలం కుర్మిద్ద గ్రామంలో గురువారం కసిరెడ్డి నారాయణరెడ్డి గడప గడపకు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలతో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుర్తిలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని, ఎన్ని మోసాలు చేసిన సీఎం కేసీఆర్‌ను గద్దె దింపేందుకు కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేయాలన్నారు. జిల్లాలో ఎమ్మెల్సీగా ఉన్న తాను పూర్తి స్థాయిలో ప్రజలు, కార్యకర్తలకు సేవ చేయలేకపోయానని, అందుకే కాంగ్రెస్ పార్టీలో చేరానని స్పష్టం చేశారు. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌లో మన ప్రాంతానికి తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని, గతంలో 2018 కంటే ముందు ఉన్న అభివృద్ధి పనులే ఉన్నాయని, ప్రతి గ్రామంలో రూ.50లక్షలతో సీసీ రోడ్లు మంజూరు చేయించినట్లు ఆయన తెలిపారు. అధిష్టానం నుంచి ఎమ్మెల్యే ఎలాంటి అభివృద్ధి పనులు తేవడం లేదని, 5 సంవత్సరాల పనులు కాలయాపనకే సరిపోయిందని కసిరెడ్డి విమర్శించారు. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు గతంలో 50 కిలో మీటర్ల వరకు తాను వేగవంతంగా పనులు పూర్తి చేయించానని, మిగిలిపోయిన అరకిలో మీటర్ పనులు ఇప్పటి వరకు పూర్తి చేయడం లేదని ఆయన విమర్శించారు.

కేసీఆర్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసానికి గురి చేసిందని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని కల్వకుర్తిలో గెలిపించుకోవాలని ఆయన సూచించారు. అదే విధంగా కుర్మిద్ద గ్రామానికి చెందిన సర్పంచ్ జ్యోతి రవీందర్, మాజీ సర్పంచ్‌లు శేఖర్, దామోదర్‌గౌడ్‌లుతో పాటు వార్డు సభ్యులు, గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరారు. పార్టీలో చేరిన వారికి కసిరెడ్డి నారాయణరెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, కార్యకర్తలు, నాయకులు తదితరులు ఉన్నారు.



పార్టీలో చేరుతున్న వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

# లలితాతాదేవి అలంకరణలో దర్శనమిచ్చిన దుర్గామాత అమ్మవారు..

**- కౌకుంట్ల, లక్ష్మీపల్లిలలో కొనసాగుతున్న దేవిశరన్నవరాత్రి వేడుకలు**

**దేవరకద్ర, అక్టోబరు 19 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలో దేవిశరన్నవరాత్రి వేడుకలు గురువారం ముమ్మరంగా కొనసాగాయి. ఆయా గ్రామాలలో ప్రత్యేకంగా ముస్తాబు చేసిన మండపాలలో కనకదుర్గ అమ్మవారిని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఈసందర్భంగా దేవరకద్ర, లక్ష్మీపల్లి కనకదుర్గామాత, కౌకుంట్లలోని ఆలయాలలో అమ్మవారు ప్రతిరోజు వివిధ అలంకరణలలో భక్తకోటికి దర్శ నమిస్తున్నారు. దాదాపు 9 రోజుల పాటు అమ్మవారిని సాంప్రదాయ రీతిలో పూజలు చేయడానికి ఆయా గ్రామాలలో అన్ని ఏర్పాట్లు చేశారు.

**దేవరకద్రలో వాసవిమాత ఆలయంలో..** దేవరకద్రలో వాసవిమాత అలయంలో దేవిశరన్నవరాత్రి వేడుకలలో భాగంగా దుర్గామాత అమ్మవారు గురువారం లలితాతాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకం కార్యక్రమంతో పాటు పలు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ దేవాలయంలో కూడ ప్రతి రోజు అమ్మవారు వివిధ అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్నారు. అలాగే కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవస్థానం పూజారి హరిశంకర్‌శర్మ అధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమాలలో దేవస్థానం చైర్మెన్ కల్యకన్నయ్యశెట్టి, గుద్దేటి మంజుల రాణి, హరికాంత్‌లతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. దేవిశరన్నవరాత్రి పర్వదిన వేడుకల సందర్భంగా దేవరకద్రలోని పోచమ్మగుడి వద్ద ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారు



దేవరకద్రలో వాసవిమాత అలయంలో పూజలు చేస్తున్న భక్తులు

అలంకణలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రతిరోజు దుర్గామాత అమ్మవారు ఈ వివిధ అలంకరణలో దర్శనమిస్తున్నారు. దీనికి గాను స్థానిక పోచమ్మగుడి వద్ద మండపాన్ని ఏర్పాటు చేసి సర్వాంగసుందరంగా అలంకరించారు.

**లక్ష్మీపల్లిలో అలంకరణలో..**

దేవరకద్ర మండలం లక్ష్మీపల్లిలోని శ్రీ కనకదుర్గాదేవి ఆలయంలో దేవిశరన్నవరాత్రి వేడుకల సందర్భంగా దుర్గామాత అమ్మవారు



లక్ష్మీపల్లిలో దుర్గామాత అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

అలంకరణలో దర్శనమిచ్చింది.

ఈ కార్యక్రమంలో నిర్వహకులు మొసలి ప్రతాప్‌రెడ్డి, పుష్పలత దంపతులతో పాటు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. కౌకుంట్లలో దుర్గామాత అమ్మవారు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మఠం సురేశ్‌స్వామి అమ్మవారికి పలు పూజలు నిర్వహించారు. అలాగే కుంకుమార్చన పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# దేవరకద్రలో బీఆర్ఎస్ ముమ్మరంగా ఎన్నికల ప్రచారం..

**- ప్రజాప్రతినిధులు, నాయకుల సుడిగాలి పర్యటన**

**దేవరకద్ర, అక్టోబరు 19 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలో గురువారం బీఆర్ఎస్ నాయకులు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు సుడిగాలి పర్యటన చేస్తున్నారు. ఇంటింటికి తిరిగి తమకే ఓట్లు వేయమని అభ్యర్థిస్తున్నారు. గత రెండు రోజులుగా ఈ ప్రచారాన్ని చేస్తున్నారు. మండలంలోని ఆయా గ్రామాలలో పార్టీ నాయకులు ముమ్మరంగా తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓట్లేసి గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు. దేవరకద్రలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టినరసింహ్మారెడ్డి, వ్యవసాయమార్కెట్ చైర్మెన్ విజయవెంకటేశ్‌ల అధ్వర్యంలో ప్రచారం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వీరప్పయ్య దేవస్థానం చైర్మెన్ శివానంద్, పార్టీ పట్టణ అధ్యక్షుడు మున్నూరు బాల్‌రాజ్, నాయకులు కొండ భాస్కర్‌రెడ్డి, దొబ్బలి అంజనేయులు, జగన్, మెడికల్‌షాపు రాము, యుగేందర్‌రెడ్డి, చల్మారెడ్డి, రాధాకృష్ణ, నరేశ్‌లతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొంటున్నారు. పార్టీ చేపట్టిన ప్రజాసంక్షేమపథకాలను ప్రజలకు వివరిస్తున్నారు.

**గ్రామాలలో నేతల ప్రచారం..**

దేవరకద్ర మండలంలోని వెంకటాయపల్లిలో గురువారం సర్పంచ్ స క్కరి అంజనేయులు అధ్వర్యంలో, జీన్గరాలలో సర్పంచ్ శ్యాసుంద ర్‌రెడ్డి, కౌకుంట్లలో యంపీటీసీ కిష్టన్న, తుమ్మలి శేఖర్‌రెడ్డిల అధ్వర్యం లో ప్రచారం నిర్వహించారు. బస్వాపూర్‌లో సర్పంచ్ హన్మంతు అధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. అలాగే లక్ష్మీపల్లి, పెద్దగోప్లాపూ ర్‌లలో కూడ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



దేవరకద్రలో ప్రచారం చేస్తున్న నాయకులు



జీన్గరాలలో ప్రచారం చేస్తున్న నాయకులు



వెంకటాయపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు



కౌకుంట్లలో ప్రచారం చేస్తున్న నాయకులు

## బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం..

**వనపర్తిప్రతినిధి, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని 24వ వార్డులో బి ఆర్ ఎస్ మేనిఫెస్టోను కరపత్రం ద్వారా ఇంటింటి ప్రచారం చేస్తున్న జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్ కెసిఆర్ బీమా. ప్రతి ఇంటికి ధీమా. కుటుంబ యజమాని ప్రమాదవశాత్తు మరణిస్తే ఐదు లక్షల బీమా సౌకర్యాన్ని కల్పించారు. 400 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ ఇవ్వబడును తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చేస్తారు. ఆసరా పింఛన్ ఏడాదికి వేయి చొప్పున ఐదేళ్లలో ఐదు వేలకు పెంచడం జరిగింది. వికలాంగుల పెన్షన్ 4000 నుండి ఐదేళ్లలో 6000 పెంచడం అయింది సౌభాగ్య లక్ష్మి ద్వారా పేద మహిళలకు 3000 రూపాయల సహాయం అగ్రవర్గాల పేదల పిల్లలకు గురుకులాలు ఏర్పాటు అర్హులైన వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు గృహలక్ష్మి పథకం ఏర్పాటుఅనాథ పిల్లలకు అర్బన్ పాలసీ ఆఫ్ తెలంగాణ గవర్నమెంట్ ఏర్పాటుతో స్టేట్ చిల్డ్రన్ గా పరిగణిస్తూ అర్బన్ పాలసీని అమలు చేస్తుంది. మైనార్టీల సంక్షేమం కోసం మరింత పెంపు మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాలలను రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలుగా ఏర్పాటు చేస్తారు స్వయం శక్తి మహిళా గ్రూపులకు సొంత భవనాలనిర్మాణం ఉద్యోగుల పెన్షన్ స్కీం పాత పెన్షన్ విధానం అమలు కోసం ఉన్నతాధికారుల కమిటీకెసిఆర్ ఆరోగ్య రక్ష బీమా ద్వారా 15 లక్షల బీమా సౌకర్యం జర్నలిస్టులకు వైద్య బీమా ద్వారా 15 లక్షలు



నగదు రహిత సౌకర్యం ఏర్పాటు చేయడం రైతుబంధు ద్వారా ఎకరాకు ఎకరానికి ఎకరానికి 12 వేల నుండి 16 వేలకు పెంచడం జరిగింది తెలంగాణలో ప్రతి కుటాంబానికి ప్రతి వర్గానికి ముఖ్యమంత్రి కేసీఆర్ భరోసా కల్పించారు. రాష్ట్ర సంపాదను పెంచుదాం ప్రజలకు పంచుదాం కెసిఆర్ నాయకత్వాన్ని బలపరచుదాం హ్యాట్రి క్ ముఖ్యమంత్రిగా కెసిఆర్‌ని చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నరని టిఆర్ఎస్ పార్టీ వంద సీట్లు గెలుపు గెలవబోతుందని వనపర్తి నియోజకవర్గంలో మంత్రి నిరంజన్ రెడ్డి లక్ష ఓట్ల మెజార్టీతో గెలుస్తారని జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్ దిమా వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ గెలుస్తుంది కలిసి పని చేయండి : జూపల్లి అరుణ్

**కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో అరుణ్**



కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో సూచనలు ఇస్తున్న జూపల్లి అరుణ్.



కాంగ్రెస్ కార్యకర్తల సమావేశానికి ర్యాలీగా వెళుతున్న జూపల్లి అరుణ్

**వీపనగండ్ల, అక్టోబర్20, ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు తనయుడు జూపల్లి అరుణ్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు జరిగింది. ఈ సందర్భంగా జూపల్లి అరుణ్ మాట్లాడుతూ నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యేగా జూపల్లి కృష్ణారావు గెలుస్తారనీ ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ గెలుపుకోసం సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యువ కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ కలిసి సమన్వయంతో పనిచేయాలని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలను మండల కేంద్రంలోని ప్రతి గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచనలు చేయడం జరిగింది. అదేవిధంగా కర్ణాటక రాష్ట్ర తరహాలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తామని, రైతులకు రెండు లక్షల రూపాయల్లో రుణమాఫీ చేస్తామని తెలియజేశారు. అదేవిధంగా మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నవంబర్30 వ తారీకు వరకు నిరంతరం ప్రజల మధ్యలో ఉండి ప్రజల సమస్యలను తెలుసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మీ సమస్యలను తీరుస్తామని ప్రజలకు వివరించాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య, మాజీ రైతుబంధు సమితి సమన్వయ అధ్యక్షుడు వెంకటరెడ్డి రవీందర్ రెడ్డి, వైయస్ వెంకటయ్య, బసవరాజ్ గౌడ్, ముంతటి గోపి, కావలి మహేష్, శివ, కోడి వెంకట్ రెడ్డి తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్దిగట్లలో సతీసమేతంగా ఇంటింటి ప్రచారాలు..

**భూత్పూర్, అక్టోబర్19, ప్రభాతవార్త:** మరో నలభైరోజుల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల ప్రచారం భూత్పూర్ పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో బీజేపీ మినహా మిగిలిన అధికార, ప్రతిపక్ష పార్టీ పోటాపోటీగా నిర్వహిస్తున్నాయి. వారంరోజులుగా దేవరకద్ర ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వ ర్‌రెడ్డి సతీమణి ఆల మంజుల మండలంలోని అన్ని తండాలలో ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టి ఓట్లడుగుతున్నారు. ఇదే కోవలో గురువారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కేసిరెడ్డిశ్రీనివాస్‌రెడ్డి తన సతీసమేతంగా తన స్వగ్రామం భూత్పూర్ మండలం మద్దిగట్లలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. తమ అభినేత్రి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ముందుకు తీసుకెళ్తూ ప్రచారం చేస్తున్నారు. అంతకు ఒక రోజు ముందు ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి తన స్వగ్రామైన ఇదే మద్ది గట్లలో



సతీసమేతంగా మద్దిగట్లలో ఇంటింటి ప్రచారం

ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఏదేమైనా ఎన్నికల ప్రచారం వాడీ వేడిగా భూత్పూర్‌లో పోటాపోటీ జరుగుతోందని చెప్పకతప్పదు.

## జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలికి ఘనసన్మానం



**దేవరకద్ర, అక్టోబరు 19 ప్రభాతవార్త:** దేవరకద్రలో బుధవారం రాత్రి జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు, దేవ రకద్ర పట్టణ ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజుల రాణిని సన్మానించారు. ఆమె జన్మదిన వేడుకల సందర్భంగా స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకుడు హరిశంకరశర్మ అమె పై అక్షింతలు చల్లి ఆశీర్వచనం పలికారు. పలువురు ఆర్యవైశ్యులు ఆమెకు పూలమాలలువేసి మెమోంటోలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఈమె దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులకు ఆపుడు హర్షవర్ధన్ రెడ్డి

**రైతు బంధు సమితి సమన్వయ అధ్యక్షుడు ముంత మల్లయ్య యాదవ్**



**వీపనగండ్ల, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** కొల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి రైతులకు ఎంతో ఆపుదని వారు అన్నారు. వీపనగండ్ల మండల కేంద్రంలోని రైతుబంధు, రైతు బీ మా, రైతుల రుణమాఫీ వంటి ఎన్నో సంక్షేమ పథకాలు హర్షవ ర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు మేలు చేసే విధంగా ఉన్నాయని కొనియాడారు. అదేవిధంగా రైతులు పంటలు సస్యశ్యామలంగా పండాలని మండలం చుట్టూ సింగోటం, గోపాల్దిన్నె రిజర్వాయర్ నుండి నీళ్లను తీసుకువచ్చి పంటలకు అందిస్తున్నారని ఇది ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి గొప్పదనం అని అన్నారు. కొల్లాపూర్ ఎమ్మెల్యేగా హర్షవర్ధన్ రెడ్డిని రైతులందరూ మూకుమ్మడిగా కలిసి గెలిపించుకుందామని అన్నారు.

## ఐదవ రోజు ధనలక్ష్మిగా అవతరించిన అమ్మవారు



**వీపనగండ్ల, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** వీపనగండ్ల మండల కేంద్రంలో కొత్త బస్టాండ్ ఆవరణలో దేవీ నవరాత్రుల ఉత్సవంలో భాగంగా గురువారం అమ్మవారు ధనలక్ష్మి దేవి రూపంలో అవతరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ అమ్మవారిని 14 లక్షల 28 వేల 16 రూపాయలతో ధనలక్ష్మి దేవిగా అలంకరించడం జరిగిందని, అమ్మవారి ఆశీస్సులు వీపనగండ్ల గ్రామ ప్రజలకు ఉండాలని, ఆయురారోగ్యాలతో ప్రజలు ఉండాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వెంకటరెడ్డి, నక్క విష్ణు, రాజేష్, మిద్దె శ్రీను, ముంతటి గోపి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలతోనే పార్టీలకు మనుగడ

-ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి



పార్టీలో చేరుతున్న వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, అక్టోబర్19 ప్రభాతవార్త:** కార్యకర్తలతోనే పార్టీలకు మనుగడ ఉంటుందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ గెలుపుతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. కల్వకుర్తి మున్సిపల్ పరిధిలోని తిలక్‌నగర్, కళ్యాణ్‌నగర్ కాలనీలకు చెందిన పలు పార్టీలకు నాయకులు కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాల్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో అధికార పార్టీ పెత్తనానికి చరమగీతం పాడి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పర్చుకునేందుకు ప్రతి కార్యకర్త, ప్రతి పౌరుడు ముందుకు వస్తున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయ్‌కుమార్‌రెడ్డి, మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి,శ్రీకాంత్‌రెడ్డి,సంజీవ్‌యాదవ్, వర్కాలభాస్కర్‌రెడ్డి, చిమ్ముల శ్రీకాంత్, కుడుముల చంద్రకాంత్‌రెడ్డి, పలువురు నాయకులు ఉన్నారు.

## కొనసాగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలు

◆అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి



అమ్మవారి సన్నిధిలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, అక్టోబర్19, ప్రభాతవార్త:** దేవీ శరన్నవరాత్రోత్సవాలను కల్వకుర్తిలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వ హిస్తున్నారు. గురువారం అమ్మవారు లలితా త్రిపుర సుందరీదేవీ అలంకరణలో అలంకరింపజేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజ కార్యక్ర మంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారా యణరెడ్డి మాట్లాడుతూ వాసవీమాత అనుగ్రహానికి ప్రతి ఒక్కరు పాత్రులు కావాలని ఆయన పేర్కొన్నారు. అచల లోక పావనిగా వాసవీమాత భక్తులకు అనుగ్రహాన్ని ప్రసాదించునని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా ఉద యం సుప్రభాత సేవతో పూజలు ప్రారంభమయ్యాయి. అమ్మవారికి, పరివార దేవతలకు అభిషేకాలు, ప్రాత:కాల పూజలను ఆలయ పండితులు నిర్వహించారు. దంపతులచే అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధా న కార్యదర్శి కలిమిచెర్ల రమేష్, కోశాధికారి శివ్వ జగదీశ్వర్, అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీధర్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు మాచిపెద్ది అశోక్, ప్రధాన కార్యదర్శి రాఘవేందర్, కోశాధికారులు శ్రీను, కోటేశ్వర్, వాసవీక్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి ఆంజనే యులు, కోశాధికారి అశోక్, మిల్లర్లు సభ్యులు మండల, పట్టణ అర్యవైశ్యసంఘం, అవోపా మరియు ఆర్యవైశ్య, యువజన సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం, వాసవీ క్లబ్ మరియు వాసవి వనితాక్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## కుటుంబ పాలనకు.. కేరాఫ్ అడ్రస్‌గా కాంగ్రెస్ పార్టీ

(మొదటి పేజీ తరువాయి)

మర్చిపోయాడా అని మంత్రి ప్రశ్నించారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ 6 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత కనీసం నెల రోజులు కూడా అమలు కాలేదన్నారు. కర్ణాటకలో గతంలో అధికారంలో ఉన్న బీజేపీ వాళ్లు 40శాతం కమిషన్లు తీసుకుంటే, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 50శాతం కమిషన్‌గా గుర్తింపు పొందిందన్నారు. సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో లక్షలాది ఇందిరమ్మ ఇండ్లను ప్రజలకు ఇవ్వకుండా మింగేశారన్నారు. కరెంట్ ఇవ్వలేక రైతులు, వ్యాపారులు, పారిశ్రామికవేత్తలను దివాళా తీయించారన్నారు. కనీసం తాగు, సాగునీరు కూడా ఇవ్వలేకపోయిన కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు మళ్లీ ఓట్లడిగే అర్హత లేదన్నారు. ఇప్పుడు సీఎం కేసీఆర్ పాలనలో బాగుపడుతున్న తెలంగాణను చూసి ఓర్వలేకనే దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి వివరించారు. 3 గంటల కరెంట్ చాలని మీ పీసీసీ అధ్యక్షుడే అహకారంతో మాట్లాడుతున్నారని, పొరపాటున వాళ్లు అధికారంలోకి వస్తే కరెంట్ ఉండదని, రైతులతో పాటు అన్ని వర్గాల పరిస్థితి ఆగమవుతుందన్నారు. శాండ్, ల్యాండ్, వైన్స్, మైన్స్ మాఫియా అంటేనే కాంగ్రెస్ పార్టీ అని దుయ్యబట్టారు. రాహుల్ గాంధీ ప్రచారం ప్రారంభించిన రామప్ప టెంపుల్‌కు యునెస్కో గుర్తింపు తెచ్చింది తమ ప్రభుత్వమేనన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి పరిపాలన చేసిన కాంగ్రెస్ పాలనలో ఎందుకు ఇది సాధ్యం కాలేదన్నారు. సంపదను పెంచాలి, పేదలందరికి పంచాలనేది కేసీఆర్ సిద్ధాంతమని, కాంగ్రెస్ ది మాత్రం సంపదను దోచే విధానమన్నారు. దేశంలో అత్యుత్తమ మెనిఫెస్టో తమదని తెలిపారు. సీఎం కేసీఆర్ చెప్పినవే కాకుండా చెప్పనివి కూడా అమలు చేస్తారన్నారు. దేశ వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ బలంగా మారుతుంటే ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేస్తున్నదన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దొంగ సర్వేలను ప్రజలు అస్సలునమ్మరని, సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో 3వ సారి నిర్వహించే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని ధీఆ వ్యక్తం చేశారు. విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులయ్యే చేరికలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:** రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు రాష్ట్ర అభివృద్ధి పనులను చూసి ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పర్చుకునేందుకు కారెక్కుతున్నారని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం తిమ్మాజిపేట మండలం గోరిట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, నాగర్‌కర్నూల్ మండలం కుమ్మెర గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు, తాడూర్ మండలం ఐతోల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వేర్వురుగా ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గులాభి కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేస్తుం దని, పేదలను అభివృద్ధి పర్చాలనే లక్ష్యంతో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి కులాల వారిగా అభివృద్ధి పరుస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని ఆయన పేర్కొన్నారు. భారతదేశంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో మేమందరం పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. పార్టీలో చేరిన వారు కుమ్మెర గ్రామానికి చెందిన ఆనంద్, సతీష్, లక్ష్మణ్,సమీర్, హైమద్,అనిల్, మల్లేష్, శ్రీకాంత్‌లతో పాటు పలువురు నాయకులు, ఐతోల్ గ్రామానికి చెందిన జేసీబీ బాలయ్య, బండారి రామచంద్రయ్య, బాలయ్య, నాగయ్య, తిరుపతి, కత్తె బాలయ్యలతో పాటు పలువురు నాయకులు చేరారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# నేటికి అలంపూర్ టికెట్‌పై ఉత్కంటంగా మారిన అధికార పార్టీ తీరు

- 2009, 2018 అలంపూర్ నుంచి ఎమ్మెల్యేగా అబ్రహం ప్రాతినిత్యం
- అలంపూర్ భీఫాం, టికెట్‌పై అబ్రహం, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి మధ్య అధిపత్య పోరు?
- ప్రస్తుతం త్రిముఖ పోటీ కొనసాగుతున్న అధికార పార్టీ భీం టికెట్ పంచాయితీ!



**ఇటిక్యాల, అక్టోబర్ 19 ప్రభావార్త:** అలంపూర్ నియోజకవర్గం 2009వ సంవత్సరంలో పునర్విభజనలో భాగంగా ఎస్సీ రిజర్వుడ్‌గా మారడంతో అప్పటికే ఇటిక్యాల మండలం వల్లూరు గ్రామానికి చెందిన డాక్టర్ వి.ఎం.అబ్రహం ఉన్నత చదువు చదివి కర్నూలులో డాక్టర్ వృత్తిలో కొనసాగుతుండగా అలంపూర్ నియోజకవర్గంలో మంచి పరిచయాలు ఉండగా కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి అబ్రహంను కాంగ్రెస్ పార్టీ నుంచి 2009 ఎన్నికల్లో అలంపూర్ నుంచి బరిలో నిలుపగా ఎమ్మెల్యేగా అబ్రహం గెలుపొందారు. ఆ సమయంలో రాష్ట్రంలో, కేంద్రంలో అధికార పార్టీ ఉండగా దాదాపు మొదటి సారి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నే అత్యధిక నిధులు కేటాయించి వివిధ అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల నుంచి మన్ననలు పొందారు. అంతే కాక 2018 ముందస్తు ఎన్నికల్లో కూడా అప్పటి టీఆర్ఎస్ పార్టీ నుంచి అలంపూర్ నియోజకవర్గం నుంచి బరిలో నిలిచి 45వేలకు పైగా మెజార్టీతో అబ్రహం ఎమ్మెల్యేగా 2వ సారి గెలుపొందారు. దీంతో రాష్ట్రంలో కేసీఆర్ పాలనలో అలంపూర్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి ఎత్తిపోతల పథకాలు, సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, భవనాలు, వైకుంఠదామాలు, రైతు వేధికలు, అదే విధంగా ముఖ్యమంత్రి సహాయనిధి కింద వేలాది మందికి ఎమ్మెల్యే ఎన్నో నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేపట్టడంతో నియోజకవర్గంలో అన్ని వర్గాల నుంచి ఎమ్మెల్యే అబ్రహం మార్క్ కనిపిస్తుంది. అందుకే మరోసారి ఎమ్మెల్యేగా అబ్రహం గెలుపుకు అవకాశాలు ఉన్నాయని, బీఆర్ఎస్ పార్టీ నుంచి భీ ఫాం కేటాయించాలని, లేని పక్షంలో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి బలపరిచిన పరిచయం లేని వ్యక్తిని బరిలోకి దింపితే అలంపూర్‌నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుంచి మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ గెలుపు సునాయాసంగా గెలుచుకునే అవకాశం ఉందని నియోజకవర్గంలో ఎక్కడ చూసిన ఇదే చర్చించుకుంటున్నారు. మరోవైపు అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు కూడా బాహాటంగానే చర్చించుకుంటున్నారు. కాగా బి.ఆర్.ఎస్ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ నెల రోజుల క్రితమే 119 నియోజకవర్గాలకు గాను 115 నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి అభ్యర్థులను ప్రకటించగా అందులోనే అలంపూర్ నుంచి అబ్రహం పేరు స్వయంగా సీఎం కేసీఆర్ మొదటి జాబితాలోనే ప్రకటించిన సంగతి తెలిసిందే.

అయితే అప్పటి నుంచి ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ఎమ్మెల్యే అబ్రహంను వ్యతిరేకిస్తూ అభ్యర్థి మార్పు కోసం అధిష్టానంతో తీవ్ర ప్రయత్నాలు జరుపుతున్నట్లు తెలియడంతో ఎమ్మెల్యే అనుచరులు ఆందోళనలో పడ్డారు. నేటి వరకు కూడా అలంపూర్ నుంచి అబ్రహంకు అధిష్టానం భీఫాం ఇవ్వకుండా ఇరు వర్గాల వారితో మాట్లాడకుండా నాన్చుడి అవలంభిస్తుండటంతో నియోజకవర్గంలో అధికార పార్టీకి చెందిన జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కార్యకర్తలు అయోమయంలో పడిపోయారు. అబ్రహంకి టికెట్ ఇవ్వాలని లేనిచో మేమంతా ముకు మ్మడిగా రాజీనామాలు చేస్తామని, పెద్ద ఎత్తున పలు మండలాల్లో ఇప్పటికే గత నాలుగు రోజులుగా సమావేశాలు ఏర్పాటు చేసి మీడియా సమక్షంలోనే ప్రకటించుకున్నారు. అంతే కాక ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి తన మనిషికి అధికార పార్టీ నుంచి టికెట్ ఇప్పించుకునేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తుండగా గత 4 రోజులుగా అధికార పార్టీ నుంచి అలంపూర్ నియోజకవర్గంలో టికెట్‌పై సీనియర్ నాయకులు మందా జగన్నాథం తనకు టికెట్ ఇవ్వాలని 2018లో టికెట్ ఇవ్వకపోయిన అభ్యర్థి గెలుపు కోసం పనిచేసినట్లు అధిష్టానం దృష్టికి ఆయన తీసుకుపోయినట్లు సమాచారం. అయితే నియోజకవర్గంలో అధికార పార్టీ టికెట్ ఎమ్మెల్యే అబ్రహం లేదా మాజీ ఎంపీ మందా జగన్నాథంకు టికెట్ కేటాయిస్తే పార్టీకోసం పనిచేసే అవకాశాలు ఉంటా యని, లేనిచో వారి వారి అనుచరులు ఇతర పార్టీలో చేరే అవకాశాలు కూడా లేకపోలేదని తెలుస్తుంది. అధికార పార్టీ త్వరగా అలంపూర్ టికెట్‌పై తేల్చి ఎమ్మెల్యే అబ్రహం,మాజీ ఎంపీ మందా జగన్నాథం ఇద్దరిలో ఎవరికిచ్చిన గెలిచే అవకాశాలు ఉంటాయని, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ఒత్తిడికి తలొగ్గి వారి మినిషికి టికెట్ కేటాయిస్తే మాత్రం ఎమ్మెల్యే అబ్రహం, మాజీ ఎంపీ మందా జగన్నాథం అనుచర వర్గం మాత్రం పార్టీకి సహకరించే అవకాశాలు లేకుండా పోతాయని చర్చించుకోవడం కోసమెరుపు.

# ఎన్నికల కార్యకలాపాలు వేగవంతం చేయాలి

### -వీసీలో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ జి.రవినాయక్

**-మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 19 ప్రభాతవార్త:** శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్నందున నోడల్ అధికారులు వారి కార్యకలాపాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ ఆదేశించారు. గురువారం ఆయన తన క్యాంప్ కార్యాలయం నుంచి ఎన్నికలపై రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులతో వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు సివిజిల్ యాప్‌పై విస్తృత ప్రచారం నిర్వహించాలని, గ్రామాలు, పట్టణాల్లో ప్రజలందరికి తెలిసేలా పోస్టర్లు, హోర్డింగులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు గాను అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఓటు వేసేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించాలని, ముఖ్యంగా తాగునీరు, కుర్చీలు, టెంట్లు, 2 కిలో మీటర్ల పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాలకు అతి దగ్గర దారులు గుర్తించాలని, టాయిలెట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వచ్చేందుకు, వెళ్లేందుకు ప్రత్యేక దారులు ఏర్పాటు చేయాలని చెప్పారు. సి విజిల్, అదే విధంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ఫిర్యాదులపై తీసుకున్న చర్యలు స్పష్టంగా నమోదు చేయాలని కలెక్టర్ చెప్పారు. ఎన్నికల నిర్వహణకు సిబ్బంది అందరు విధులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, శిక్షణ జాగ్రత్తగా ఇవ్వాలని, సంబంధిత నోడల్ అధికారిణి ఆదేశించారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ, రిసెప్షన్ కేంద్రాలు, ఓట్ల లెక్కింపు కేంద్రాలను సాయంత్రం లోగా గుర్తించి ప్రతిపాదనలు సమర్పించాలని, స్ట్రాంగ్ రూమ్ ఓట్ల లెక్కింపు కేంద్రాలు పక్క పక్కనే ఉండేలా ఎన్నికల నియమావళి ప్రకారం చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అవసరమైన పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని, ప్రత్యేక పోలింగ్ కేంద్రాలను గుర్తించి వాటిని తీర్చిదిద్దాలన్నారు. ఒక ఇంట్లో ఉన్న ఓటర్లందరు పోలింగ్ కేంద్రంలోకి వచ్చేలా మరోసారి చూడాలని, ఎవరైన అర్హత ఉండి ఓటు హక్కు నమోదు చేసుకొనని వారు ఉన్నట్లు అయితే వారిని గుర్తించి ఇంకా అవకాశం ఉన్నందున ఓటర్ నమోదుకు ధరఖాస్తు చేయించాలని సూచించారు. ఓటర్ గుర్తింపు కార్డుల ప్రింటింగ్‌లో భాగంగా కార్డులు సరిగా వస్తున్నది లేనిది రిటర్నింగ్ అధికారులు పరిశీలించాలని ఆదేశించారు. జడ్చర్ల రిటర్నింగ్ అధికారి రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు, మహబూబ్‌నగర్ ఆర్డీఓ, రిటర్నింగ్ అధికారి అనిల్‌కుమార్, దేవరకద్ర రిటర్నింగ్ అధికారి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, మండల అధికారులు తదితరులు ఉన్నారు.



వీసీలో మాట్లాడుతున్న ఎన్నికల అధికారి జి.రవినాయక్

# ఏపీ నుంచి వచ్చి బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

- ఆంధ్రలో కంటే తెలంగాణలో ఉపాధి అవకాశాలు బాగున్నాయి - తమకు బతుకు దెరువునిచ్చిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్, తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ఏపీ వాసులు



మంత్రి సమక్షంలో పార్టీలో చేరుతున్న నాయకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 19 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఈ ప్రాంతంలో ఉపాధి అవకాశాలను వెతుక్కుంటూ మహబూబ్‌నగర్ వచ్చిన ఏపీకి చెందిన 70 కుటుంబాల సభ్యులు మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మినిస్టర్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గుంటూర్ జిల్లాకు చెందిన కోటేశ్వర్‌రావు, నాగేశ్వరరావు, బుంగయ్య, హనుమయ్య, ఏసమ్మ, ముద్దమ్మ, లక్ష్మితో సహా 100 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఏపీ కంటే తెలంగాణలో బతుకుదెరువు అవకాశాలు పెరిగాయని గుంటూరు నుంచి వచ్చిన వారు పేర్కొన్నారు. మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్ పెద్ద మనసుతో తమకు అండగా నిలిచి ఇంటి స్థలాలు కూడా అందించారని, ఉపాధి అవకాశాలు బాగా ఉన్నందున ఇక్కడే స్థిరపడ్డామన్నారు. తెలంగాణ ప్రభుత్వ సహకారంతో ఆధార్‌కార్డు, ఓటర్ కార్డు కూడా ఇక్కడే తీసుకున్నట్లు తెలిపారు. పేద ప్రజలకు అన్ని విధాల అండగా నిలుస్తున్న బీఆర్ఎస్ పార్టీలో చేరడంతో తమకు మరింత భరోసావచ్చిందన్నారు. తమను ఆదరిస్తున్న మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్, తెలంగాణ ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు చిరునామా అయిన ఈ ప్రాంతాన్ని నమ్ముకొని వచ్చిన వారికి అండగా నిలుస్తామని ఈ సందర్భంగా మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. గుంటూరు నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడిన కుటుంబాలకు తాము హృదయపూర్వకంగా స్వాగతం పలుకుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ గంజి వెంకన్న, కౌన్సిలర్ జాజిమొగ్గ నర్సింహ్ములు, పార్టీ నాయకులు పడాల శేఖర్, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## మహాచండీ దేవీ అలంకరణలో వాసవీమాత దర్శనం



అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ అధ్యక్షులు మిడిదొడ్డి శ్యాంసుందర్ దంపతులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా 5వ రోజు వాసవీ మాత మహాచండీ దేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రాంతకాల పూజలు, గోపూజ, విశేష పూజా దంప తులచే అమ్మవారి ఉత్సవ మూర్తికి విశేష,అభిషేక పూజ మరియు సామూహిక పూజలు, నిత్యహోమం, మహానీరాజనం అనంతరం వేలాది మందికి సంప్రదాయ సహపంక్తి భోజనాన్ని నిర్వహించారు. సాయంకాలం పూజా కార్య క్రమాల్లో భాగంగా ప్రదోష పూజ, లలిత సహ స్రనామ పారాయణం, సామూహిక కుంకుమార్చన, పంచ హార తులు, పల్లకి సేవ, దోలోత్సవం నిర్వహించిన అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులకు, కార్య క్రమానికి సహక రించిన దాతలను సన్మా నించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు మిడిదొడ్డి శ్యాంసుందర్ మాట్లాడుతూ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో ప్రతి రోజు అశేష భక్త జనావళి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, సాంస్కృతి సంప్రదాయాలకనుగుణంగా నృత్య ప్రదర్శనలు నిర్వ హించడం జరుగుతుందని తెలిపారు.ప్రతి రోజు ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని చేపడుతున్నామని, ఆలయ అభివృద్ధి కోసం ఆర్యవైశ్యులందరు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, శ్రీనివాస సిండికేట్ మరియుపలుమహిళా సిండికేట్ సభ్యులు, ఆర్యవైశ్య నాయకులు ఉన్నారు.



ఉత్సవాల్లో భాగంగా సహపంక్తి భోజనం చేస్తున్న దృశ్యం

**దేవరకద్రలో :** దేవరకద్రలో వాసవిమాత అలయంలో దేవిశరన్నవరాత్రి వేడుకలలో భాగంగా దుర్గామాత అమ్మవారు గురువారం లలిలాతాదేవి అలంకరణలో భక్తులకు దర్శ నమిచ్చింది. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకం కార్యక్రమంతో పాటు పలు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ దేవాల యంలో కూడ ప్రతి రోజు అమ్మవారు వివిద అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్నారు. అలాగే కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహిం చారు.దేవస్థానం పూజారి హరిశంకర్‌శర్మ అధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమాలలో దేవస్థానం చైర్మెన్ కల్వకన్నయ్యశెట్టి,గుద్దేటి మంజుల రాణి,హరికాంత్‌లతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్య లో పాల్గొన్నారు.దేవిశరన్నవరాత్రి పర్వదిన వేడుకల సందర్భంగా దే వరకద్రలోని పోచమ్మగుడి వద్ద ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారు అలంకణలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రతిరోజు దుర్గామాత అమ్మవారు ఈ వివిధ అలంకరణలో దర్శనమిస్తున్నారు. దీనికి గాను స్థానిక పోచమ్మగుడి వద్ద మండపాన్ని ఏర్పాటు చేసి సర్వాంగసుందరంగా అలంకరించారు. లక్ష్మీపల్లిలోని శ్రీ కనకదుర్గాదేవి ఆలయంలో దేవిశరన్నవరాత్రి వేడుకల సందర్భంగా దుర్గామాత అమ్మవారు అలంకరణలో దర్శనమిచ్చింది. ఈ కార్యక్రమంలో నిర్వహకులు మొసలి ప్రతాప్‌రెడ్డి,పుష్పలత దంపతులతో పాటు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.కౌకుంట్లలో దుర్గామాత అమ్మవారు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మఠం సురేశ్‌స్వామి అమ్మవారికి పలు పూజలు నిర్వహించారు. అలాగే కుంకుమార్చన పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీలను దగా చేసిన బీఆర్ఎస్

-బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బి.కృష్ణయాదవ్



**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్19 ప్రభాతవార్త:** కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రకటించిన మెనిఫెస్టోలో బీసీలకు ఎలాంటి పథకాలు ప్రకటించకపోవడం ఆయా పార్టీలు బీసీలను దగా చేయడమేనని బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్ మండిపడ్డారు. జడ్చర్ల పట్టణంలోని మండల విద్యావనరుల కేంద్ర ఆవరణలో బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు జెండాలు వెరైనా బీసీలను మోసం చేయడంలో వారి అజెండా ఒక్కటేనని, బీసీలకు అధిక శాతం సీట్లు కేటాయిస్తామని నమ్మించి అన్ని పార్టీలు మోసం చేశాయని, అన్ని రాజకీయ పార్టీలు బీసీల సమగ్ర అభివృద్ధికి అనుకూలమైన తీర్మానాలు చేయలేని, లేని యెడల వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఏడు శాతం ఉన్న అగ్రకులాల్లో 2 శాతానికి మంచి పేదలు లేరని, విద్యా, ఉద్యోగాల్లో వారికి 10 శాతం రిజర్వేషన్లు కల్పించి కేంద్ర ప్రభుత్వం బీసీలకు తీరని అన్యాయం చేసిందని, గత 10 రోజుల క్రితం కానిస్టేబుల్ రాత పరీక్ష ఫలితాల్లో 95లోపు మార్కులు వచ్చి అధిపత్యం కులాలకు చెందిన అభ్యర్థులకు ఉద్యోగం కల్పించి 120కి పైగా మార్కులు వచ్చిన వెనుకబడిన కులాలకు చెందిన అభ్యర్థులకు మొండి చేయి చూపడం బీసీలపై కేంద్ర ప్రభుత్వానికి ఉన్న వివక్షకు నిదర్శనమన్నారు. బీసీ వ్యతిరేక నిర్ణయాలు తీసుకునే అన్ని రాజకీయ పార్టీలకు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని బీసీశ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ సబ్‌ప్లాన్ సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి తెలుగు సత్తయ్య, బీసీ సేన జిల్లా నాయకులు మాచారం శ్రీనివాస్, మండల అధ్యక్షులు బొల్లెమోని నిరంజన్, మండల ప్రధాన కార్యదర్శి గొడుగు నర్సింహ్ములు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెబోయినపల్లి గోపాల్, కురుమూర్తి తదితరులు ఉన్నారు.

